క్లుప్తంగా

పలువురికి ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ డి.సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు డి.అరుణ, సర్పంచి బాణావత్ కుషీబాయ్ చేతుల మీదుగా అందజేశారు. గొరికపూడి వెంకటేశ్వరరావు, సింహాచలం అప్పన్న, వల్లూరి మాణిక్యాలరావు, తోడేటి కుమారి, కొలకలూరి శ్యాంబాబు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ద్వాలిబాయ్, కావ్య, పంచాయతీ సభ్యులు తోడేటి ప్రవల్లిక, నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కంభంపాటి క్రాంతి కుమార్, బాణావత్ వెంకటేశ్వర నాయక్, ఉన్నం బుజ్జి బాబు, రమేష్, దార్ల రవి పాల్గొన్నారు.

దేశ నాయకులను స్మరించుకోవాలి



ఫిరంగిపురం: ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి దేశ నాయకులను స్మరించుకోవాలని గ్రామీణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ కె.ఆనంద్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శనివారం స్వచ్ఛతాహీ సేవాఏక్ కార్యక్రమం నిర్వహించారు. ఆనంద్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో మట్టిని సేకరించి దానిని సచివాలయంలో అందజేస్తారని దానిని వివిధ విభాగాల ద్వారా ఢిల్లీకి పంపుతారని చెప్పారు. దేశం కోసం పాటుపడిన అమర వీరుల త్యాగాలు మరువలేనివన్నారు. అనంతరం సచివాలయం సిబ్బంది, వలంటీర్లు , గ్రామస్తులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి బి.మధు పాల్గొన్నారు.


క్షయ వ్యాధిపై అవగాహన

తాడేపల్లిరూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం దుగ్గిరాలలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెనాలి టీబీ యూనిట్ సూపర్ వైజర్ డాక్టర్ పి.రవికుమార్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారిణి డాక్టర్ శిరీష విచ్చేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల తహసీల్దార్ మల్లేశ్వరి, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, గ్రామ సర్పంచి బాణావత్ కుషీబాయి పాల్గొన్నారు.

అందరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి

తాడేపల్లిరూరల్: విద్యార్థులు అందరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని చైతన్య సారథి ఫౌండర్ డాక్టర్ పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కంప్యూటర్ క్లాసులను సీసీఎల్ డైరెక్టర్ విపిన్ సింగ్‌తో కలసి పూర్ణచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో రాణించాలంటే ఇప్పటి నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఇప్పుడు అన్ని రకాల ఉద్యోగాలు, పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని అన్నారు. అనంతరం గత ఏడు సంవత్సరాలుగా కంప్యూటర్ ఎడ్యుకేషన్ అందిస్తున్న ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావును అభినందించారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏడు కొండలు మాట్లాడుతూ 2017లో ప్రభుత్వ పాఠశాలలో చైతన్య సారథి ట్రస్ట్ సహకారంతో కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రారంభించామని పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు ఎంతో తోడ్పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎస్ ఝాన్సీవాణి, సీసీఎల్ మేనేజర్ కో ఆర్డినేటర్ నాగరాజు, పల్లవి, ఉపాధ్యాయులు ప్రకాష్‌రావు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



తాడికొండ: సేవాగుణాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం అన్నారు. శనివారం తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెంలో దేవర జీవమ్మ జ్ఞాపకార్థం పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఈపూరి ఆదాం, పులి దాసు, నూతక్కి జోషి పాల్గొన్నారు.

3న పాలిటెక్నిక్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

గుంటూరు ఎడ్యుకేషన్: అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 3న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్-2023 కన్వీనర్ మార్గదర్శకాల ప్రకారం డిప్లొమాలో సివిల్, ఎలక్ట్రికల్, ఈసీఈ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగాల్లో నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్లకు ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన సూచించారు.

ప్రజారోగ్య సంరక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్



నిడుముక్కలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు అందజేస్తున్న బత్తుల, సురేష్ కుమార్

మేడికొండూరు: ప్రజల సంక్షేమానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం మేడికొండూరులో జరిగింది. కార్యక్రమాన్ని సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవ జీవితానికి విద్య, వైద్యం అత్యంత కీలకంగా మారిందని అన్నారు. అందులో భాగంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం ఖరీదైన అందని ద్రాక్షగా మారిందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలకు ఉచితంగా అన్ని రకాల వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగననన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా గ్రామస్థాయిలో విలేజ్ క్లినిక్‌లను ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు పలు రకాల టెస్టులు అందబాటులోకి తీసుకువావడం జరిగిందన్నారు. ప్రజల పక్షపాత ప్రభుత్వం అయిన వైఎస్సార్ సీపీని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వాదించాలని తెలిపారు. 487మంది ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని వైద్యసేవలు పొందారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాజి, ఆవుల సంజీవరెడ్డి, బివి సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, సొసైటీ చైర్మన్‌లు పాములపాటి జయరావు, షేక్ గాలిబ్, ఎంపీటీసీ మదమంచి శ్రీనివాసరావు, పలుగ్రామాల సర్పంచ్‌లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



దుగ్గిరాలలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సంతోష రూపవాణి

జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా

తాడేపల్లిరూరల్: ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని దుగ్గిరాల ఎంపీపీ డి.సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ అన్నారు. శనివారం దుగ్గిరాల జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యసేవలను వారు లాంఛనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 15 రోజులుగా దుగ్గిరాలలో 4 వేల మందిని వైద్యులు కలవగా అందులో 2800 మందికి రక్తపరీక్షలు చేశారని, అలాగే విద్యార్థులకు కళ్లజోళ్లు, మందులు అందజేశారని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార కేంద్రాలను పరిశీలించారు. డాక్టర్ రహమాన్ మాట్లాడుతూ దుగ్గిరాల బాలికల హైస్కూల్‌లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షలో 260 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసన్ డాక్టర్ ప్రభాకర్ శివ, ఆర్థోపెడిక్ వైద్యులు యస్‌కె తాజుద్దీన్, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ ఇంద్ర, డాక్టర్ సుకన్య, డాక్టర్ వీవీ కరుణ వైద్య సేవలు అందించారని, 30 మందికి వేర్వేరు అనారోగ్య కారణాలతో వారికి మెరుగైన వైద్య నిమిత్తం జిల్లాలోని ఆరోగ్యశ్రీ వర్తించే కార్పొరేట్ ఆస్పత్రికి పంపించేందుకు ఏర్పాట్లు చేశామని వారికి కూడా అక్కడ ఉచితంగా వైద్యం చేసి, అవసరమైతే శస్త్రచికిత్స కూడా చేస్తారని, మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె. మల్లేశ్వరి, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, దుగ్గిరాల సర్పంచి బాణావత్ కుషీబాయి, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్, మండల అధ్యక్షులు శృంగారపాటి రత్నం, ఎంపీటీసీ సభ్యులు ద్వలీబాయ్, జమ్మలమడుగు లోకేష్, జూపూడి జాన్సన్ పాల్గొన్నారు.

ఫిరంగిపురం మండలంలో..

ఫిరంగిపురం: మండలంలోని ఫిరంగిపురం, తక్కెళ్లపాడు, వేములూరిపాడుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే శనివారం నిర్వహించారు. ఆరోగ్య వివరాలు యాప్‌లో నమోదు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. గ్రామంలో ఏరోజు వైద్యశిబిరం నిర్వహిస్తారో తెలియజేసే జగనన్న ఆరోగ్యసురక్ష టోకెన్లు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష మేలు

నిడుముక్కల(తాడికొండ): ప్రతి కుటుంబంలో ఆరోగ్యకరమైన జీవన విధానం అందించేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని ఏపీ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తాడికొండ మండలం నిడుముక్కలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ఉచితంగా విద్య- వైద్యం అందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాడనేందుకు అమలవుతున్న సంక్షేమ పథకాలే నిదర్శనమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 10,032 శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో జరుగుతున్న ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుందని వివరించారు. వైద్యులే నేరుగా అన్ని రకాల రోగాలకు పరీక్షలు నిర్వహించడంతో పాటు సర్జరీలు అవసరమైన వారిని ఆరోగ్య శ్రీ కార్డుతో సంబంధిత ఆస్పత్రులకు సిఫార్సు చేసి వారికి కోలుకునే వరకు ఉచిత వైద్యం అందిస్తారన్నారు. కార్యక్రమానికి తగిన ప్రచారం కల్పించి ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మాదాసు రత్నకుమారి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ బోడపాటి సుశీల, వలపర్ల కల్పన, మాజీ ఉప సర్పంచ్ మాదాసు ఏసురత్నం, ఎంపీడీఓ అత్తోట దీప్తి, డెప్యూటీ తహసీల్దార్ కాకుమాను ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జట్టుకు మందపాడు విద్యార్థులు ఎంపిక



మేడికొండూరు: మండలంలోని మందపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శాంతి భూలక్ష్మి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 29న పొన్నూరు మండలం దొప్పలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గుంటూరు జిల్లా యస్‌జిఎఫ్ అండర్-19 బేస్ పోటీలు జరిగాయి. అందులో మందపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడాపోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. రాష్ట స్థాయి జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాకారులకు అభినందన సభ జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు భూలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొని పాఠశాలకు మంచి పేరుతీసుకురావలని ఆకాంక్షించారు. వ్యాయామోపాధ్యాయులు కడియం జయరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన భాను, నరసింహ, ధనరాజ్; కడపలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ స్థలదాత వజ్రాల అప్పిరెడ్డి , విద్యాకమిటీ చైర్మన్ నరసింహారావు పాల్గొన్నారు.

నేటి నుంచి గణిత విజ్ఞాన మేళా

మంగళగిరి: నగర పరిధిలోని నూతక్కిలో ఉన్న విజ్ఞాన విహార్ ఇంగ్లిష్ మీడియం స్కూలులో ఆదివారం నుంచి రెండు రోజులపాటు దక్షిణ మధ్య క్షేత్ర(కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) గణిత విజ్ఞాన మేళా సంస్కృతి మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళగిరి పరిసర ప్రాంతాల పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సందర్శించవచ్చునన్నారు.

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు ఘన నివాళి

తాడేపల్లిరూరల్: భారతదేశ ప్రజలకు ఆహార కొరత తీర్చిన గొప్ప మానవతా వాది డాక్టర్ స్వామినాధన్ అని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి, సంయుక్త కిసాన్‌మోర్చా కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. శనివారం తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేవీ భవన్(ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కార్యాలయం)లో హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభను ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత డాక్టర్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించిన మహా వ్యక్తి స్వామినాధన్ అని కొనియాడారు. వ్యవసాయ రంగాలకు ఇరిగేషన్, డ్రైనేజీ రంగాలకు నిధులు ఇవ్వాలని ఆనాటి కేంద్ర ప్రభుత్వాలకు స్వామినాధన్ కమిటీ సూచించినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. సంస్మరణ సభలో ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఇరిగేషన్ ఇంజినీర్ చెరుకూరి వీరయ్య, రైతాంగ ఉద్యమ నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్, ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, నాయకులు జొన్న శివశంకరరావు, కంచుమాటి అజయ్ కుమార్, దొంతిరెడ్డి వెంకట రెడ్డి, ములక శివ సాంబిరెడ్డి, ఆంజనేయులు, మోదుగుల శ్రీనివాస రెడ్డి, కాజా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం



కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి బుజ్జి

మేడికొండూరు: మండల పరిధిలోని డోకిపర్రు సమీపంలో ఉన్న యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో శనివారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జూనియర్ సివిల్ జడ్జి పొన్నూరు బుజ్జి పాల్గొన్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కళాశాల నుంచి తొలగించడంతో పాటు, కఠిన కారాగార శిక్ష విధిస్తారని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మహిళా విద్యార్థులు దిశా యాప్‌ను ఉపయోగించి అత్యవసర సమయంలో రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి, అడ్వకేట్ కే శ్రీరామ్, కళాశాల యాంటీ ర్యాగింగ్ కోఆర్డినేటర్ జి మర్రిరెడ్డి, యం రత్నం, కళాశాలలోని వివిధ విభాగాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మృతి చెందిన కూచిపూడి శ్రీకాంత్

తాడేపల్లిరూరల్: మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవోదయ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో పనిచేస్తున్న యువకుడు విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. వివరాలు.. నవోదయకాలనీ 2వ లైన్‌లో కొత్తగా నిర్మిస్తున్న భవనంలో రోడ్డు వెంబడి పెయింట్ పనులు చేస్తున్న యువకుడికి 11 కేవీ విద్యుత్ వైరు తగిలి షాక్ కొట్టింది. మృతి చెందిన కూచిపూడి శ్రీకాంత్(21) తుళ్లూరు మండలం మల్కాపురం గ్రామంలో నివసించే బుల్లిస్వామి, మరియమ్మ దంపతుల ఏకైక కుమారుడు. వారం రోజుల నుంచి ఇదే బిల్డింగ్‌లో పెయింట్ పని చేస్తున్నాడు. భవనానికి బయట ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా బిల్డింగ్ యజమాని పెయింట్ చేయించడంతో పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శ్రీకాంత్ చేయి 11 కేవీ విద్యుత్ వైర్లకు తాకడంతో విద్యుత్ షాక్ కొట్టింది. వెంటనే సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను నిలిపివేసి తీగలకు వేలాడుతున్న శ్రీకాంత్‌ను కిందకు దించారు. 108 సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి శ్రీకాంత్‌ను పరిశీలించి మృతి చెందాడని ధ్రువీకరించారు. తాడేపల్లి ఎస్ఐ రమేష్, ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తండ్రి బుల్లిస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

నేడు స్వచ్ఛత హీ సేవ -2023 ర్యాలీ

మంగళగిరి: నగరంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవ -2023 ర్యాలీ నిర్వహించనున్నట్లు నగర కమిషనర్ యు.శారదాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏక్ తారిక్.. ఏక్ గంట పరిశుభ్రత డ్రైవ్‌ను కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జాయింట్ కలెక్టర్ బి.రాజకుమారి ఉదయం 8.30 గంటలకు నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ వద్ద ప్రారంభించనున్నట్లు చెప్పారు.

మృతుడికి కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

లాం(తాడికొండ): ప్రమాదవశాత్తు మరణించిన యువకుడు కుటుంబానికి వైఎస్సార్ ఆరోగ్య బీమా కింద మంజూరైన రూ.4.90 లక్షల చెక్కును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అందజేశారు. భవన నిర్మాణ కార్మికుడుగా పనిచేస్తున్న కఠారి అశోక్ ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడి జూలై 26న మరణించారు. మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందించగా మిగిలిన ఇన్సూరెన్స్ చెక్కు రూ.4.90 లక్షలను శనివారం మృతుడి భార్య కఠారి నిర్మలకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ సలీమ్, రాయపూడి రంగారావు, కొండా శ్రీనివాసరెడ్డి, షేక్ మీర్జావలి పాల్గొన్నారు.

తల్లి, ఇద్దరు కుమార్తెలు అదృశ్యం

మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరుకు చెందిన తల్లి ఇద్దరు కుమార్తెలు అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఆత్మకూరుకు చెందిన కట్టా చంద్రశేఖర్, కట్టా ప్రీతిసాగర్‌కు ఇద్దరు కుమార్తెలు. శుక్రవారం రాత్రి ప్రీతి సాగర్(28) పెద్ద కుమార్తె లతా మాధురి(8), శ్రీ జయకష్ణ(6) ముగ్గురు కలసి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఎంతకి తిరిగి రాకపోవడంతో చంద్రశేఖర్ బంధువులు, స్నేహితులకు విచారించినా ఉపయోగం లేకపోవడంతో శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

50 రోజుల్లో 50 రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలు

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని మహానాడు మణిపాల్ హాస్పిటల్‌లో 50 రోజుల్లో 50 రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలు నిర్వహించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ కంటిపూడి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణిపాల్ హాస్పిటల్‌లో అత్యాధునిక 4వ జెన్ డావిన్సీ ఎక్స్ రోబోటిక్ అసిస్టెడ్ శస్త్రచికిత్స యూనిట్‌ను ప్రారంభించి విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని, ఆస్పత్రిలో 7 స్పెషాలిటీలలో రోబోటిక్ అసిస్టెడ్ ప్రొసీజర్లను పరిచయం చేశామని, గ్యాస్ట్రో ఇంటెస్టినల్, యూరాలజికల్, గైనకాలజీ, అంకాలజీ, థొరాసిక్, బేరియాట్రిక్, జనరల్ సర్జరీ విధానాలలో రోబోటిక్ సర్జరీలు అధికంగా నిర్వహించినట్లు తెలిపారు. బేరియాట్రిక్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ సురేంద్ర జాస్తి, సర్జికల ఆంకాలజిస్ట్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్, యూరాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ డాక్టర్ రవిశంకర్ మణిపాల్ హాస్పిటల్‌లో రోబోటిక్ అసిస్టెడ్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇదో రకం కొత్త మోసం

- రియల్ ఎస్టేట్ బ్రోకర్లకే కుచ్చుటోపి
- రూ.4 లక్షలు ఆన్‌లైన్‌లో వేయించుకున్న వైనం

మంగళగిరి: నగరంతో పాటు గుంటూరు, విజయవాడ ప్రాంతాలలో మరో కొత్త రకం మోసం వెలుగులోకి వచ్చింది. బెంగళూరులో ఉంటున్నానంటూ తనకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అమరావతి టౌన్ షిప్‌లో స్థలాలు ఉన్నాయని విక్రయిస్తానని చెప్పి అడ్వాన్స్‌ల పేరుతో రియల్ ఎస్టేట్ మీడియేటర్లను మోసం చేసిన వైనం నగరంలో చర్చనీయాంశంగా మారింది. వివరాలు.. ఒక వ్యక్తి కొద్ది రోజుల క్రితం నగరంలో రియల్ ఎస్టేట్ మీడియేటర్లకు ఫోన్ చేశాడు. తనకు అమరావతి టౌన్‌షిప్‌లో ప్లాట్లు ఉన్నాయని అత్యవసరంగా డబ్బులు అవసరమని తక్కువ ధరకైనా విక్రయిస్తానని నమ్మపలికాడు. తక్కువ ధరకు వస్తుందనే ఆశతో మీడియేటర్లు పలువురు దస్తావేజులు కావాలని అడగ్గా తమది హైదరాబాద్ అని తాను బెంగళూరు ఇళ్లు కొని పని చేయిస్తున్నానని ధర మాట్లాడుకుని అడ్వాన్స్ చెల్లిస్తే హైదరాబాద్ వెళ్లిన వెంటనే దస్తావేజులు తీసుకుని వచ్చి ప్లాట్లు చూపిస్తానని నమ్మపలికాడు. దీంతో మీడియేటర్ బేతపూడి శ్రీనివాసరావు ప్లాటు ధర మాట్లాడుకుని రూ.86 వేలు అడ్వాన్స్ చెల్లించగా మరో మీడియేటర్ శివన్నారాయణ రూ.50 వేలు చెల్లించాడు. అలాగే మరి కొంత మంది మీడియేటర్లు సుమారు రూ.4లక్షలు ఫోన్‌పే, గుగూల్‌పేల ద్వారా చెల్లించారు. తర్వాత డబ్బులు తీసుకున్న వ్యక్తి ఫోన్ ఎత్తకపోగా స్విచ్ఛాఫ్ కావడంతో కంగుతిన్న మీడియేటర్లు విచారించగా ఇలాగే విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల మీడియేటర్లు పలువురు రూ.లక్షలు చెల్లించినట్లు తెలిసింది. బాధితులంతా ఏకమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు బాధితులు తెలిపారు.

పత్తిలో సస్యరక్షణ చేపట్టాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త సుధారాణి

నిడుముక్కల(తాడికొండ): పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల ఉధృతిని అరికట్టేందుకు రైతులు పొలంలో తప్పనిసరిగా లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలని లాంఫాం పత్తి పరిశోధనా విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి అన్నారు. తాడికొండ మండలం నిడుముక్కల క్షేత్ర ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పంట వేసిన 45 రోజుల నుంచి ఎకరానికి 10 చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని పురుగు ఉధృతి గమనించాలన్నారు. 3 రోజుల్లో 8 రెక్కల పురుగులు బుట్టలో పడటం గమనించినట్లెతై సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి జీవవన ఎరువులు వాడాలని సూచించారు. బీటీ పత్తి విత్తనాలతో కలిపి నాన్ బీటీ విత్తనాలను కూడా నాటడం ద్వారా గులాబీ రంగు పురుగు నాన్ బీటీని తట్టుకునే సామర్థ్యం కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రామాంజనేయులు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, మంగళగిరి ఏడీఏ జి.శ్రీనివాసరెడ్డి, ఏఓ నరసింహారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బండ్ల రామ్మోహనరావు పాల్గొన్నారు.

మంగళగిరి కోర్టులో స్వచ్ఛభారత్

మంగళగిరి: నగరంలోని కోర్టు ఆవరణలో శనివారం న్యాయమూర్తులు, న్యాయవాదులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలను తొలగించి మొక్కలు నాటారు. సీనియర్ సివిల్ జడ్జి నాగరాజా మాట్లాడుతూ కోర్టు ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని వ్యర్థాలు కనిపించకూడదని చెప్పారు. కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు , సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది శభ్రపరచి కోర్టు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అభినందనీయమన్నారు. పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్‌వీ రామకృష్ణ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.శ్రీప్రత్యూష, బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.లెనిన్‌బాబు, బి. నాయుడమ్మ, ప్రతినిధులు బాలశౌరి, తోట నరసింహారావు, మహిళా ప్రతినిధులు కె.స్వరూపరాణి, టి.రాజ్యలక్ష్మి, ఏజీపీ కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.